

రిమ్మనగూడలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, నాయకులు

## తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ పక్కా

గజ్వేల్, నవంబర్ 2: తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ కావడం పక్కా అని, ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా కేసీఆర్ నాయకత్వలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధు అన్నారు. గురువారం మండల పరిధిలోని రిమ్మనగూడలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధిలో దూసుకెళ్లాయని చెప్పారు. ప్రతి గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ భవనాలతోపాటు సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, కుల సంఘాల భవనాలు నిర్మించామని తెలిపారు. ఎన్నికల్లో కేసీఆర్‌కు రిమ్మనగూడ గ్రామం నుంచి భారీ మెజార్టీ వచ్చేలా అందరూ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు ప్రతిఒక్కరూ సైనికుడిలా పనిచేయాలన్నారు. అనంతరం రిమ్మనగూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు డిలివార్ అలీ మండల అధ్యక్షుడు మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేశంగౌడ్, రైతుబంధు సమితి సభ్యులు బొల్లారం ఎల్లయ్య, రవీందర్‌రావు, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, నాయకులు రమేశ్‌గౌడ్, రాములు, బీమప్ప, కనకయ్య, బాల్‌రాజు, శ్రీనివాస్, మురళి, రవి, సాయి పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ నాయకులు అభివృద్ధి నిరోధకులు



కుకునూరుపల్లి : మంగోల్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ప్రభాకర్‌రెడ్డి, దేవీరవీందర్

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 2 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు అభివృద్ధి నిరోధకులని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్, ఎన్ఆర్‌జీఎస్ స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు సద్గుణారవీందర్ అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండలం మంగోల్‌లో సర్పంచ్ కిరణ్‌కుమార్‌చారి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దని, మోసపోతే గోస పడుతామన్నారు. గజ్వేల్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, సర్పంచులు కనకయ్య, శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్‌రాజు, ఐలయ్య, రిషి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

ములుగు, నవంబర్ 2 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఏఎంసీ చైర్మన్, బీఆర్ఎస్ మండల అధక్షుడు జహంగీర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నర్సాపూర్‌లో ఎంపీపీ పెద్దబాల్ లావణ్యాఅంజన్‌గౌడ్, జడ్పీటీసీ నర్సంపల్లి జయమ్మాఅర్జున్‌గౌడ్, బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాబుగౌడ్, మహిళా అధ్యక్షురాలు అక్షితా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని అధికారంలో నిలబెడతాయన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కేసీఆర్ లక్ష ఓట్ల మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ప్రచారంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేశ్‌గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎంపీటీసీ నవ్యశ్రీరాజేందర్‌రెడ్డి, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు బాపురెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా సెక్రటరీ నవీన్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ జహంగీర్ పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

# కేసీఆర్ హ్యాట్రిక్ విజయం ఖాయం

**ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**
**డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి**



కొండపాక : అంకిరెడ్డిపల్లిలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 2 : అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకిరెడ్డిపల్లి, బందారం, దర్గా, రాంపల్లి, మర్పడగ, ఖమ్మంపల్లి, నాగిరెడ్డిపల్లి, సిరిసినగండ్ల, గిరాయిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయమైందన్నారు. సమైక్య రాష్ట్రంలో కరెంట్‌తో ప్రజలు గోసలు పడ్డారని, తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ కరెంట్ వ్యవస్థను గాడిలో పెట్టి రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుబంధు, రైతు బీమా ప్రవేశపెట్టడంతోపాటు రైతులకు సాగునీరు, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి గ్రామంలోని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొంటున్న ఏకైక సర్కారు బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. రూ.200 ఉన్న పింఛన్‌ను సీఎం కేసీఆర్ రూ.2 వేలకు పెంచారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే మహిళలకు సౌభాగ్యలక్ష్మి పేరిట రూ.2 వేలు, అర్హులైన పేదలకు రూ.400కే గ్యాస్ సిలిండర్‌ను అందించనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ ర్యాగల దుర్గయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహదేవ్‌గౌడ్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షురాలు చిట్టి మాధురి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సాయిబాబాగౌడ్, మాజీ ఎంపీపీ పద్మానరేందర్, నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి కేసీఆర్‌ను ఆశీర్వదించండి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మండల సమన్వయకర్త రాధాకృష్ణశర్మ

**బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి,**
**మండల సమన్వయకర్త రాధాకృష్ణశర్మ**

జగదేవ్‌పూర్, నవంబర్ 2 : అభివృద్ధిని చూసి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని, మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా తాగునీరు అందించిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మండల సమన్వయకర్త రాధాకృష్ణశర్మ అన్నారు. గురువారం మండలంలోని మునిగడప, అంతాయగూడెం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఎట్లుండే.. బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. గతంలో గుంతలమయంగా ఉన్న రోడ్లు సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత అద్దంలా మారాయన్నారు. తాగునీటి కోసం బిందెలు పట్టుకొని బావుల దగ్గరకు వెళ్లిన మహిళలు నేడు ఇంటి వద్ద నల్లా తిప్పతే నీళ్లు వస్తున్నాయని చెప్పారు. వ్యవసాయరంగానికి 24 గంటల ఉచిత కరెంట్ అందించడంతోపాటు మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి భూగర్భ జలాలను పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గజ్వేల్ అభివృద్ధి సాధించిందన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్నికలు రాగానే వచ్చి మాయమాటలు చెబితే పట్టించుకోవద్దన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశంగౌడ్, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ రంగారెడ్డి, కొండపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నరేశ్, సర్పంచ్ ఇమ్మలయ్య, ఎంపీటీసీ కావ్యాదుర్గయ్య, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్, మునిగడప ఎంపీటీసీ కిరణ్, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం



పార్టీలో చేరిన యువకులను ఆహ్వానిస్తున్న రాజమౌళి, పాతూరి సుధాకర్‌రెడ్డి

గజ్వేల్ అర్బన్, నవంబర్ 2 : సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు ప్రతిపక్షాలు చెప్పే మాయమాటలు నమ్మొద్దని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఎన్నికల మున్సిపల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని 1,15,12,13 వార్డుల్లో వార్డు కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలతోపాటు మ్యానిఫెస్టోలో పొందుపర్చిన కొత్త పథకాలను కొనసాగిస్తుందన్నారు. ప్రజలంతా కేసీఆర్‌నే సీఎంగా మళ్లీ కోరుకుంటున్నారని తెలిపారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

12వ వార్డులో కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాదాపు 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎన్నికల మున్సిపల్ ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బొగ్గుల చందు, షహనాజ్ సమీర్, ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వార్డు అధ్యక్షుడు జమీల్, నాయకులు శ్యామలానాగరాజు, భిక్షపతి, నయీం, భాను, సంతోష్, సుదర్శన్‌చారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎన్నికల ప్రచార రథం ప్రారంభం..**

గజ్వేల్ అర్బన్, నవంబర్ 2 : గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ ప్రచార రథాన్ని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఎన్నికల ఇన్‌చార్జి పాతూరి సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయడమే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. ప్రతిపక్షాల పనిమాలిన మాటలు నమ్మేస్థితిలో ప్రజలు లేరని, పనిచేసే ప్రభుత్వాన్నే మరోసారి ఎన్నుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నవాజ్‌మీరా, హజ్ కమిటీ సభ్యుడు జాఫర్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి బొగ్గుల సురేశ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.